క్రేన్ కథోత్సవం - 2005 కథల పోటీలో
సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# కోతి



మొవ్వ బాబూరావు

"ఒరేయి పట్టాభీ ! ఆఫీసు అవంగానే హాయిగా కొంపకివెళ్ళి పెళ్ళాం, పిల్లలతో కాలక్షేపం చేయకుండా పేకాటంటూ ఆక్లబ్బులోపడి బుర్రని ఎందుకలా పాడుచేసుకుంటావు ? మా దగ్గర చేసిన అప్పు తీర్చమని కూడా మేం బలవంతం చేయటం లేదు. ఇకముందైనా అప్పు చేయకుండా ఆ వెధవ వ్యసనం నువ్వు వదిలేస్తే చాలు" అంటూ నేనెప్పుడు అప్పు అడిగినా ఇటువంటి సూక్తి ముక్తావళి వినిపించే ప్రబుద్ధులకు నా సంజాయిషీ ఒక్కటే !!!

"బాబూ ! మిమ్మల్ని అప్పడగటం నా బుద్ధి తక్కువైంది. అడిగాను... ఇవ్వాలని ఉంటే ఇవ్వండి- లేదా కుదరదని ఖచ్చితంగా, నిర్మొహమాటంగా చెప్పేయండి. ఏదో ఈ ఋణబాధ నుంచి తప్పించుకుందామని ఈ రోజైనా ఆటలో గెలిచి మీ పాతఅప్పు తీర్చేద్దా మనుకుంటే మీరిలా నీతిశతకాలను వల్లిస్తే నేను జీర్ణించుకోలేను. నాకు వచ్చిన విద్య ఇదొక్కటే. చేసిన అప్పులను తీర్చకుండా ఉండలేను. అవి తీర్చాలంటే నాకు వేరే వనరులు ఏమున్నాయి చెప్పండి" అని దణ్ణంపెట్టి నా ఋణదాతల్ని తప్పించు కున్న గతం ఎంతో నాకుంది.

ఏది ఏమైనా అప్పడగటం - అప్పిచ్చిన వాళ్ళకి ఏదోవిధంగా అప్పు తీరుస్తానన్న భ్రమ కల్పించటం - నా దినచర్యలో ఒక భాగమయి పోయింది. కొన్ని అవసరాలు తీర్చుకోవాలంటే, కోరికలు నెరవేర్చుకోవాలంటే సిగ్గూ, మొహ మాటం, అభిమానం విడిచేయాలనేదే నా సిద్ధాంతం.

అప్పు దొరకలేదని కాబోలు తల మహా భారంగా ఉంది. ఒక్కరోజు క్లబ్బుకి వెళ్ళక పోయినా మనస్సు స్థిమితంగా ఉండదు. ఏదో సాధించలేని వాడిలా ఫీలయిపోతాను. వెధవ బ్రతుకు... ఆఫ్టరాల్ యాభై రూపాయిలు అప్పు పుట్టించుకోలేకపోతున్నాను. అప్పు ఇవ్వక పోవటం సంగతి దేవుడికెరుక... దానికి ప్రత్యా మ్నాయంగా ప్రతి గాడిదకొడుకు అప్పు అడిగి నందుకు వాళ్ళ వాళ్ళ లెవల్లో నీతి బోధనలు... ఛీ! ఛీ! అప్పు విషయంలో చెప్పేవాడికి అడిగే వాడు ఎప్పుడూ లోకువే అనిపించింది.

ప్యాంట్ వెనుక జేబు తడుముకున్నాను. రూపాయి బిళ్ళో రెండురూపాయల బిళ్ళలో గమ్మత్తుగా తగిలాయి. టీ నీళ్ళు తాగితే శిరోభారం కాస్తయినా తగ్గుతుందేమోనన్న ఉద్దేశ్యంతో క్యాంటీన్ వేపు నడిచాను. టీ కూపన్ తీసుకోవటానికి క్యూ చివర్లో నుంచున్నాను. నా ముందే క్యూలో ఉన్నతను మహా హడావుడి పడుతున్నట్లని పించింది. మా ఆఫీసులో పని చేసే ఉద్యోగిలా లేదు. మాటిమాటికి జేబులో నుంచి కర్చీఫ్ తీసుకొని మొహాన్ని తుడుచు కుంటున్నాడు. పాపం ఏదో పనిమీద వచ్చి ఉంటాడు. ఇంకా అయినట్లు లేదేమో అని పించింది.

కౌంటర్ దగ్గరకి వచ్చేసరికి జేబులో చేయిపెట్టాడు. అతని చేతిలోకి వచ్చిన నోటుతో పాటు, మరోనోటు ఎగిరి నా కాళ్ళక్రింద పడింది. కూపన్ తీసుకుని పరిసరాలు ఏమీ గమనించకుండా టిఫిన్ సెక్షన్ వైపు వెడుతున్నా డతను.

నెమ్మదిగా ఒంగి నాకాలి దగ్గరే గప్ చిప్‌గా పడిఉన్న వంద నోటుని చేత్తోతీసుకుని, నా దగ్గరున్న రెండురూపాయిల బిళ్ళతో టీ కూపన్ తీసుకున్నాను.

"పాపం ఆ నోటు అతనిది. అతని డబ్బు అతనికిచ్చేసెయ్" శాసిస్తోంది వెధవ మనస్సు.

"ఛీ నోర్మూయ్ ! అవకాశం వచ్చినప్పుడు విడిచి పెట్టుకోకూడదు" వెధవ మనస్సుని గిల్లాను. జరిగింది అతనికి తెలీలేదు కాబట్టి అతను నిశ్చలంగా ఉన్నాడు. టేబుల్ దగ్గరకి వెళ్ళి తాపీగా టిఫిన్ చేస్తున్నాడు. ఎటువంటి ఆందోళనా అతనిలో కనబడటంలేదు.

స్వేచ్ఛగా గాలి పీల్చుకున్నాను.

ఇప్పుడు కూడా దేవుడ్ని తలుచుకోకపోతే అన్యాయం చేసిన వాడ్నే అవుతాను. నిజంగా దేవుడు ఎంత మంచివాడు - నా అవసరాన్ని సరైన సమయంలో తీర్చాడు. రియల్లీ గాడ్ ఈజ్ ది గ్రేట్ ! !

హుషారుగా టీ తాగుతూ కుర్చీలో కూర్చున్నానేగాని అంతరాత్మగాడు విప రీతంగా ఘోషిస్తున్నాడు. నన్ను దోషిగా చేసి ప్రశ్నిస్తు న్నాడు. దానికి నేను సమాధానం చెప్పలేక పోతున్నాను. బలహీనతలకి మనిషి ఎంత బలవంతంగా బానిసవుతాడో అనిపించింది ఆ క్షణంలో... లేక పోతే...

ఈ రోజు వరకు నాదగ్గరున్న డబ్బుతోనో లేదా అప్పు చేసో నాకున్న వ్యసనాన్ని పోషిస్తూ వచ్చాను. కాని... ఈ రోజు నేను చేసిందేమిటి ?? దొంగతనం... ఇంకా అంతకన్నా ఘోర మైనదే కూడా! వ్యసనానికి అలవాటు పడిపోతే దాన్ని పోషించుకోవటానికి ఏ పరిధినైనా దాటిపోతారేమో? అంతరాంతరంలో ఎక్కడో మనస్సు గింజులాడుతున్న మూలుగు.

టిఫిన్ - కాఫీ ముగించేసి అతను నా ముందు నుంచే బయటకి వెళ్ళి పోతున్నాడు. అతన్ని పిలిచి అతనిడబ్బు అతనికి ఇచ్చే పరి స్థితిలో లేను నేను.

పరిస్థితులు మనుష్యుల్ని బలహీనులుగా చేస్తా యంటారు. నిజమే ! ఈ రోజు నేనున్న పరిస్థితికి, అవసరానికి నేను బానిసయి పోయా నని సమర్ధించుకున్నాను.

ఈ ఒకరోజుతో ఈ పాడువ్యసనానికి స్వస్తి చెప్పి రేపట్నించి క్లబ్బుఛాయలకే వెళ్ళ కూడదని గట్టిగా నిర్ణ యించుకున్నాను.

"రే..పటి వరకూకదా !!! చూద్దాం.." అంతరాత్మగాడి వెటకారాన్ని సీరియస్‌గా తీసుకోలేదు.


ధృఢమైన, నమ్మకమైన, సమయానుగతమైన కార్యాచరణే భవన నిర్మాణ రంగంలో మమ్మల్ని విజేతల్ని చేసింది
అందమైన ఆధునిక గృహ నిర్మాణాలకోసం సంప్రదించండి

పి. జగన్మోహన్ రావు
ఇంజనీర్స్ & ఆర్కిటెక్ట్స్

విజేత కనస్ట్రక్షన్స్

డో. నెం. 27-19-22, శ్రీనివాస హోటల్ ఎదురుగా, మొదటి అంతస్థు, దుర్గయ్య వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, సెల్: 9393445559, ఫోన్: 2577525